ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



చెన్నూరులో వలంటీర్లతో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం కడప నగర పరిధి 17వ డివిజన్‌లోని చిన్నముసలరెడ్డిపల్లె, సొమ్మువాండ్లపల్లె, వెంకటగారిపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చెప్పిన నవరత్నాల్లోని ప్రతి పథకాన్ని 97 శాతం పూర్తి చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్‌ఆర్‌సీపీ అన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో వాగ్దానాలు ఇచ్చి గాలికి వదిలేశాయన్నారు. వలంటీర్ల సహాయంతో జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలన్నింటిని వారి ఇంటి ముంగిటకే చేరుస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రతి గ్రామంలో ఇళ్లులేని వారిని గుర్తించి వారికి ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణాలను చేపట్టి కొత్త గ్రామాలను జగనన్న కాలనీల రూపంలో నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ గుత్తిరెడ్డి చంద్రహాసరెడ్డి, మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, 16, 17వ డివిజన్ ఇన్‌చార్జ్‌లు నాగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, గుత్తిరెడ్డి లక్ష్మీరెడ్డి, మట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పంచులు మల్లిఖార్జునయాదవ్, సురేంద్రారెడ్డి, ఉపసర్పంచ్ రమణారెడ్డి, ఎంపీటీసీలు వెంకటరెడ్డి, నారే నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు రాజారెడ్డి, శ్రీరామిరెడ్డి, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, జ్యోతి, శ్రీరాములు, చిన్నసిద్దయ్య, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

రోగుల పట్ల సహృదయంతో మెలగాలి

చెన్నూరు : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తోందన్నారు. ఆస్పత్రులలో ఆగస్టు చివరి కల్లా అన్ని వసతులను కల్పిస్తామన్నారు. ఈరోజు చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో, అలాగే రాష్ట్రస్థాయిలో 22వ ర్యాంకులో ఉండటం చాలా సంతోషకరమన్నారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విజయవాడ-ధర్మపురి వారి సహకారంతో ఆస్పత్రికి వైద్య పరికరాలు అందించడం అభినందనీయమన్నారు.

వలంటీర్లకు గౌరవ పురస్కారాలు

చెన్నూరు : స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వలంటీర్లకు పురస్కారాలను అందజేసి మాట్లాడారు. మండలంలో 193 మంది గ్రామ వలంటీర్లు ఉండగా, బయనపల్లెకు చెందిన మండే వందనకు సేవావజ్ర పురస్కారం, చెన్నూరు సచివాలయం-1కి చెందిన కరీముల్లాకు సేవారత్న, చెన్నూరు-2 సచివాలయంకు చెందిన బాలరాజురవికుమార్‌కు సేవారత్న, బయనపల్లెకు చెందిన ధనిరెడ్డి నాగలక్ష్మికి సేవరత్న, బలసింగాయపల్లెకు చెందిన రాగి సుమాంజలికి సేవరత్న, రామనపల్లికి చెందిన సుంకర శివకుమారికి సేవరత్న పురస్కారాలు అందజేశారు. 187 మంది వలంటీర్లను సేవామిత్ర పురస్కారాలతో అయన సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఎంపీడీవో గంగనపల్లె సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.వి.ఎస్.ఆర్. రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, సర్పంచ్ సిద్ధిగారి వెంకటసుబ్బయ్య, పార్టీ సీనియర్ నాయకులు జయభారత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్ ఆకులప్రసాద్‌బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పూర్తి కావస్తున్న టిడ్కో ఇళ్లు

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్ల పనులు పూర్తి కావచ్చాయని త్వరలోనే లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్ శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని మొత్తం 1584 మందికి టిడ్కో ఇళ్లను నిర్మిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా లబ్ధిదారుల పేరుపై రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా సిద్ధం చేసిందన్నారు. ఇప్పటి వరకు కమలాపురం రిజిస్ట్రార్ కార్యాలయంలో 500 రిజిస్ట్రేషన్లు చేయించామన్నారు. మిగిలిన వారికి కూడా చేయిస్తామన్నారు. అయితే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇళ్లులేని నిరుపేదల నుంచి సుమారు 102 దరఖాస్తులు రాగా వాటిలో 70 ఇళ్ల పట్టాలను సిద్ధం చేశామన్నారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా తర్వలోనే అందజేస్తామన్నారు.



నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లు

నీటి సరఫరాకు రూ.2 కోట్లు నిధులు మంజూరు

ప్రొద్దుటూరు రోడ్డులోని వై జంక్షన్ సమీపంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీకి నీటి సరఫరా అందించడానికి అమృత్ 2.0 పథకం కింద రూ.2 కోట్లు నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మున్సిపల్ కమిషనర్ పీ జగన్నాథ్ తెలిపారు. కాలనీకి పైపులైన్‌తో పాటు సంపును నిర్మిస్తారన్నారు. పెన్నానది నుంచి వస్తున్న పైపులైన్ ద్వారానే కాలనీకి నీరు అందుతుందన్నారు.

నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయండి

పులివెందుల రూరల్ : పులివెందుల మోడల్‌టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో రూ.3.20 కోట్లతో భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే గరండాల్ వంకలో చేపడుతున్న అభివృద్ధి పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో నీటి సరఫరా విషయమై అధికారులతో చర్చించారు. కార్యక్రమంల మున్సిపల్ డీఈ సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గరండాల్ వంకలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

ట్రిపుల్‌ఆర్ సెంటర్లు ప్రారంభం



ట్రిపుల్ ఆర్ సెంటర్ ఫ్లకార్డులను చూపుతున్న తదితరులు

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 18 సచివాలయాల వద్ద 18 ట్రిపుల్‌ఆర్ సెంటర్లను శనివారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవన విధానం-నా పట్టణం పరిశుభ్రత కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. అందులో భాగంగా పట్టణంలోని పాత పంచాయతీ కార్యాలయ సమీపంలోని కాంప్లెక్స్‌లో ట్రిపుల్ ఆర్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. మన ఇళ్లలో మనకు ఉపయోగపడని వస్తువులు, దుస్తులు వాటిని ట్రిపుల్ ఆర్ సెంటర్‌లో అందిస్తే వాటిని ఉపయోగపడే వారికి అందించడం జరుగుతుందన్నారు. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ సహరీ అనే పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమకు ఉపయోగపడని వస్తువులను, దుస్తులను ట్రిపుల్ ఆర్ సెంటర్లకు అందించాలన్నారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలు పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అంటూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెంటర్ ఇన్‌స్పెక్టర్ మురళీ, మెప్మా అధికారులు నాయుడు, నాగన్న, ఆర్పీలు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంతో ఎక్కువ లాభాలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల రూరల్ : తేనెటీగల పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చునని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఫుడ్‌అండ్‌సైన్స్ కళాశాలలో ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కళాశాల అసోసియేట్ డీన్ ఎం.ఎస్.బేగ్ అధ్యక్షతన తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరై మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో తేనెటీగల పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చునన్నారు. అనంతరం శిక్షణ నిపుణులు డాక్టర్ శిల్పకళ, అభ్యుదయ రైతు ఎం.ఎస్.రాజులు తేనెటీగల పెంపకంలో సాంకేతికత, మెళకువల గురించి వివరించారు. అనంతరం బాక్సులలో తేనెటీగలను స్వయంగా చూపించి తేనె ఎలా సేకరించాలో క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు ఏడుకొండలు, కళాశాల సిబ్బంది, పారిశ్రామికవేత్తలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు తప్పవు

పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్



కౌన్సెలింగ్ చేస్తున్న డీఎస్పీ వినోద్‌కుమార్, అర్బన్ సీఐ రాజు, తదితరులు

పులివెందుల రూరల్ : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం స్థానిక అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో జూదం, క్రికెట్ బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అర్బన్ సీఐ రాజు, ఎస్ఐ హుస్సేన్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పులివెందులలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్, జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు గ్రామ బహిష్కరణ ఉంటుందని హెచ్చరించారు. ఇటీవల పులివెందుల పట్టణంలో వరుస సంఘటనల నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రముఖ వైద్య నిపుణులు రాక

ఉచిత షుగర్ పరీక్షలు

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ దినేష్‌కుమార్‌రెడ్డి కిడ్నీలో రాళ్లు, కిడ్నీ వాపు, కిడ్నీ గడ్డలు, కిడ్నీ అండ్ యూరిన్ ఇన్‌ఫెక్షన్, మూత్ర సమస్యలు, ప్రోస్టేట్ గ్రంధి సమస్యలు తదితర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ డి.వి. నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ప్యాంక్రియాస్ క్యాన్సర్‌లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. అలాగే ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. షుగర్ పరీక్షలు చేయించుకోవాలనుకునేవారు పడగడపున ఏమి తినకుండా రావాలన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9963170177, 08568 286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఇంటర్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోండి

పులివెందుల రూరల్ : పట్టణంలోని వైఎస్‌వీఆర్‌ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ కోర్సులకు సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయని.. ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఉన్న కోర్సు విభాగాలకు అదనంగా కంప్యూటర్ సైన్స్, మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ విభాగాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వాటికి సంబంధించిన పోస్టులు కూడా ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. కొత్తగా నిర్మించిన భవనాలలో అత్యాధునిక పరికరాలతో ప్రయోగశాల, గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



పట్టణంలోని వైఎస్‌వీఆర్‌ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల

కల్యాణ మండపానికి వేలం పాట

వేంపల్లె : స్థానిక వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం అనుసంధానమైన శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణ మండపానికి లీజుకు సంబంధించిన వేలం పాట నిర్వహించినట్లు ఈఓ శ్రీధర్, చైర్మన్ కె.వెంకటేష్‌లు తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక కల్యాణ మండపం ఆవరణలో దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. అనంతరం రెండేళ్ల పాటు కల్యాణ మండపం లీజుకు రూ.4.35 లక్షలకు వేంపల్లె పట్టణానికి చెందిన టి.రాజేష్‌కుమార్ హెచ్చుపాట పాడి దక్కించుకున్నారు. గతంలో రూ.3.70 లక్షలకు వేలం పాట పాడగా.. ప్రస్తుతం అధికంగా రూ.65 వేలు ఆదాయం చేకూరిందన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి మారుతి ప్రసాద్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వేలంపాట నిర్వహిస్తున్న దేవస్థాన అధికారులు

పేద ప్రజల అభివృద్ధే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అంబవరం గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలతో పాటు, వారికి సంక్షేమ పథకాలు వస్తున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకున్నారు. ప్రజలు వేసవికాలంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చేయాలని ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నిరుపేదలకు దాదాపు మూడువేలకు పైగా ఇంటిస్థలాలు ఇవ్వడంతోపాటు ఇంటిని మంజూరు చేయించామన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణాలతోపాటు కాలువలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ.10 కోట్లతో పనులు చేపడుతున్నామన్నారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాలు పాలన స్తంభించినా సంక్షేమ పథకాలు అమలును ఎక్కడా ఆపలేదన్నారు. 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్తగుంటపల్లె శ్రీను, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రేపటి నుంచి విగ్రహ ప్రతిష్ట వేడుకలు



చాగలేరులో నూతనంగా నిర్మించిన సీతారాముల దేవస్థానం

వేముల : మండలంలోని చాగలేరు గ్రామంలో సోమవారం నుంచి సీతారాముల విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. చాగలేరు గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా సీతారాముల దేవాలయాన్ని నిర్మించారు. గ్రామంలో మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట వేడుకలు జరగనున్నాయి. అలాగే దేశవు ఎద్దులచే బండ లాగుడు పోటీలను నిర్వహించనున్నారు.

పుస్తక పఠనంపై శిక్షణ

పులివెందుల టౌన్ : పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా శనివారం విద్యార్థులకు పుస్తక పఠనంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు లైబ్రేరియన్ కృష్ణకిశోర్‌రెడ్డి లడ్డూలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

కమలాపురం : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని గ్రంథాలయాధికారిణి నాగాంజలి తెలిపారు. స్థానిక గ్రాంథాలయంలో శనివారం విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించడంతోపాటు కబడ్డీ ఆడించారు.

సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించండి

పులివెందుల రూరల్ : పులివెందుల, వేంపల్లె మండలాలకు సంబంధించి విద్యుత్‌బిల్లులు సకాలంలో చెల్లించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లులను ఆదివారం కూడా చెల్లించేందుకు విద్యుత్ శాఖ కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జూదరుల అరెస్టు

ముద్దనూరు : స్థానిక ఎల్‌ఎం కాంపౌండ్ శివారు కంపచెట్లలో శనివారం పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను అరెస్టు చేసి వారివద్దనుంచి రూ.3,360 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ చంద్ర మోహన్ తెలిపారు.

ప్రతి ఒక్కరికీ గూడు కల్పించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ

సింహాద్రిపురం : ప్రతి ఒక్కరికీ గూడు కల్పించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆర్డీఓ వెంకటేశులు అన్నారు. శనివారం సాయంత్రం సింహాద్రిపురంలోని జగనన్న కాలనీని ఆయన పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి బిల్లులు ఎలాంటి జాప్యం లేకుండా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్‌బాషా, హౌసింగ్ ఏఈ వాసుదేవారెడ్డి, వీఆర్ఓ రాజకుల్లాయరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను వెంటనే పునరుద్ధరించాలి



రిలే దీక్షల్లో పాల్గొన్న ఉద్యోగ సంఘం నాయకులు

జమ్మలమడుగు : సీపీఎస్ విధానం రద్దుచేసి వెంటనే ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని ఏపీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రమేష్‌కుమార్, కార్యదర్శి సుదర్శన్‌రెడ్డిలు తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగుల సంఘం నాయకులు పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1వ తేదీన జీత భత్యాలను చెల్లించడంతోపాటు 12వ వేతన సవరణం చేసి 11వ పీఆర్సీ అమలు చేసి ఒప్పందం ప్రకారం డీఏ అరియర్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు పి.రాజశేఖర్, జి.రాజేంద్ర, రామమోహన్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పొన్నారి దస్తగిరి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి

పులివెందుల రూరల్ : పట్టణంలోని జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వసుంధర ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమణారెడ్డి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పరిశ్రమలకు సీఎం పెద్ద పీట'

కడప కోటిరెడ్డిసర్కిల్ : పరిశ్రమల కారిడార్‌గా కడపను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం అంజద్ బాషా అన్నారు. నగర శివార్లలోని పుట్లంపల్లె ఏపీఐఐసీ ఎస్టేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కాస్మోస్ ఎయిర్ ప్రొడెక్ట్స్ యూనిట్‌ను స్థానిక మేయర్ కె.సురేష్‌బాబు, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గ్యాస్ ఉత్పాదిత యూనిట్ యాజమాన్య బృందం కడప నగరానికి చెందిన హఫీజుల్లా, షబ్బతుల్లాలు అందరికీ సుపరిచితులేనని తెలిపారు. వ్యాపార రంగంలో మరో యూనిట్‌ను విస్తరించడం సంతోషించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో పరిశ్రమలకు పెద్దపీట వేశారన్నారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేక రకాల పరిశ్రమలస్థాపనతో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా లభించే అవకాశాలు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, 3, 15, 30 డివిజన్ల కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, వీరారెడ్డి, షఫీ, వైఎస్సార్ సీపీ నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

సింహాద్రిపురం : ప్రభుత్వ, ప్రైవేట్ పాల్‌టెక్నిక్ కళాశాలల విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ తాతాజీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ డిప్లమో పూర్తైన విద్యార్థులకు ఇండస్ట్రియల్‌లో రూ.9 వేల స్టైఫండ్‌తో ఆరు నెలలపాటు శిక్షణ ఇచ్చి పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్లలో ఉద్యోగం చూపించే అవకాశం ఉందన్నారు. అలాగే సంస్థలలో శిక్షణ పూర్తైన తర్వాత ఐఎఎస్ స్టాండ్ కలిగిన సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని డిప్లమో పూర్తైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి సీటు వచ్చిన వారికి హాస్టల్ వసతిని విద్యార్థినులకు పులివెందులలో, విద్యార్థులకు క్యాంపస్‌లో కల్పిస్తారన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.1.40 కోట్ల పాడా నిధులతో విలువైన మిషనరీస్‌తోపాటు ఫర్నీచర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సచివాలయాలను పరిశీలించిన స్టేట్ స్పెషల్ ఆఫీసర్

ప్రొద్దుటూరు : మండలంలోని గోపవరం, కొత్తపల్లె గ్రామ పంచాయతీల్లోని సచివాలయాలను శనివారం గ్రామ, వార్డు సచివాలయాల స్టేట్ స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్ సందర్శించారు. సచివాలయాల్లోని రికార్డులను ఆయన పరిశీలించారు. సచివాలయాల పనితీరు, ఆర్థిక నిర్వహణ, పథకాల అమలుపై సిబ్బందితో ఆయన మాట్లాడారు. కొత్తపల్లె పంచాయతీలోని సచివాలయాల పనితీరు బాగుందని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా కొత్తపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ సచివాలయ స్టేషనరీ, విద్యుత్ బిల్లులు ప్రతి నెలా గ్రామ పంచాయతీలే భరిస్తున్నాయని తెలిపారు. సచివాలయాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నిధులు కేటాయించాలని స్పెషల్ ఆఫీసర్‌కు వినతి పత్రం ఇచ్చారు.

'ఆ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి'

వైవీయూ : ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీల నుంచి 2015 నవంబర్‌లో చేరిన ఉపాధ్యాయులను లాంగ్‌స్టాండింగ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఏపీటీఎఫ రాష్ట్ర కార్యదర్శి శేఖర్, కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామసుబ్బయ్య, సీవీ ప్రసాద్ కోరారు. ఏడున్నర సంవత్సరాలకే వీరిని బదిలీ చేయడం సరికాదన్నారు.

హజ్ యాత్రికులపై దాడి అమానుషం

ప్రొద్దుటూరు కల్చరల్ : హజ్‌యాత్రికులపై దాడి అమానుషమని అంజుమన్ అహలే ఇస్లాం సెక్రటరీ ఖురైషి ఇలియాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజస్థాన్‌లోని జైపూర్ వెళుతున్న హజ్ యాత్రికుల బస్సును ఆపి యాత్రికులపై, బస్సు డ్రైవర్‌పై దాడి చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ విద్రోహకర శక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.